

## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



భూభారతిపై వాడీవేడి చర్చ

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 27-03-2025 | సంపుటి : 15 | సంచిక : 242 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## సీతక్క హెూంమంత్రి!

- టీకాంగ్రెస్‌లో మారుతున్న రాజకీయాలు
- మంత్రుల ఎంపికలో సీఎం రేవంత్ ఫార్ములా
- ఎవరికి ఏ శాఖ లభిస్తుందన్న విషయంలో ఉత్కంఠ

**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరి 17 నెలలు పూర్తవుతోంది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కొత్త మంత్రులను ఖరారు చేసారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకరిని తప్పించాలనే ప్రతిపాదన వచ్చినా తుది నిర్ణయం జరగలేదు. కాగా, ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు ఖాయమయ్యాయి. కీలకమైన హెూం శాఖ విషయంలో నాయకత్వం అనూహ్య నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇక ఉగాదిన లేదా ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. పార్టీలో పదవులు రాని వారికి ముందస్తు బుజ్జగింపుల

మిగతా 2వ పేజీలో...




# ఖేల్ ఖతం!

- బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం

మిగతా 2వ పేజీలో...



## గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలు!

- అక్కడ పులులు, సింహాలేమీ లేవు
- ప్రజాప్రతినిధులెవరికీ ఉపఎన్నికల గురించి ఆందోళన వద్దు
- ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది
- తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం

2లో

# కమీషన్ల కాంగ్రెస్!

- సర్కారు తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపణలు
- 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ విమర్శలు
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ వ్యాఖ్యలు
- కేటీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన డిప్యూటీ సీఎం భట్టి
- నిరూపించకపోతే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- శాసనసభలో వాడీవేడిగా ఇద్దరి మాటల యుద్ధం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది

మిగతా 2వ పేజీలో...



## ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని అనలేమా?

- శాసనసభలో అధికార పక్షంపై నిప్పులు చెరిగిన కేటీఆర్
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలనిభట్టి ఫైర్
- రేవంత్ 50 కోట్లిచ్చి పదవి కొన్నడని కోమటిరెడ్డి అన్నట్లు మేం అనలేమా?

2లో

# కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం

- చేతగాకపోతే తప్పకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాలేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ

మిగతా 2వ పేజీలో...



## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతుల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన

**భద్రాద్రి కొత్తగూడెం- నీలగిరివార్త :**
భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది.

2లో

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త

మిగతా 2వ పేజీలో...



# బీఆర్ఎస్‌పై కోపం రైతులపై చూపిస్తున్న ప్రభుత్వం

- ఎండిపోయిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి
- నీరందక రైతులు కష్టాలు పడుతున్నారని ఆవేదన

**జోగులాంబ గద్వాల- నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతో పాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బంద్ చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి



అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే.. ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ పరిధిలో గత


మిగతా 2వ పేజీలో...

# టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

- ఆనాడు చెప్పిన మాటలను అపార్థం చేసుకున్నారు
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి- నీలగిరివార్త :**
టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే

మిగతా 2వ పేజీలో...






## రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలిసి అందరికీ దీనిని వర్తింపచేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...

## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ ఫలితాలు

- ముగిసిన సంవత్సరాంతపు పరీక్షలు
- 9,96,971మంది విద్యార్థులు హాజరు
- ఏప్రిల్ 10వ తేదీవరకు మూల్యాంకనం పూర్తి

2లో

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది.



## హెల్మెట్ లేదని పది లక్షల ఫైన్!

- అహ్మదాబాద్ పోలీసుల తప్పిదం
- 500కు బదులు పదిలక్షల 500 ఫైన్
- కోర్టు సమన్లతో కంగుతిన్న విద్యార్థి



సాధారణంగా హెల్మెట్ పెట్టుకోకుండా పోలీసులకు దొరికితే 500 నుంచి 1000 రూపాయల వరకు ఫైన్ ఉంటుంది. కానీ, ఓ విద్యార్థికి మాత్రం పోలీసులు ఏకంగా 10 లక్షల రూపాయల ఫైన్ వేశారు. అంత పెద్ద మొత్తంలో ఫైన్ పడటం చూసి అతడు షాక్ అయ్యాడు. ఈ సంఘటన అహ్మదాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది.

2లో

# హెల్మెట్ లేదని పది లక్షల ఫైన్!

- అహ్మదాబాద్ పోలీసుల తప్పిదం
- 500కు బదులు పదిలక్షల 500 ఫైన్
- కోర్టు సమన్లతో కంగుతిన్న విద్యార్థి



**గాంధీనగర్ - నీలగిరివార్త :** సాధారణంగా హెల్మెట్ పెట్టుకోకుండా పోలీసులకు దొరికితే 500 నుంచి 1000 రూపాయల వరకు ఫైన్ ఉంటుంది. కానీ, ఓ విద్యార్థికి మాత్రం పోలీసులు ఏకంగా 10 లక్షల రూపాయల ఫైన్ వేశారు. అంత పెద్ద మొత్తంలో ఫైన్ పడటం చూసి అతడు షాక్ అయ్యాడు.ఈ సంఘటన అహ్మదాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. ఆ వివరాల్లోకి వెళితే.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ హాదియా. అనే లా విద్యార్థి బైకు మీదే లా కాలేజీకి వెళుతూ ఉంటాడు. గతేడాది ఏప్రిల్ నెలలో కూడా హెల్మెట్ లేకుండా బైకు నడుపుకుంటూ కాలేజీకి వెళుతూ ఉన్నాడు. శాంతిపుర ట్రాఫిక్ సర్కిల్ దగ్గర ట్రాఫిక్ పోలీసులకు దొరికాడు. దీంతో పోలీసులు అతడికి ఫైన్ వేశారు. కొద్దిరోజుల తర్వాత అతడి ఇంటికి కోర్టు సమన్లు వచ్చాయి. సమన్లు చదివి షాక్ అయ్యాడు. హెల్మెట్ లేకుండా బైకు నడిపినందుకు గాను..అక్షరాలా 10,00,500 రూపాయలు కట్టాలని అందులో ఉంది. అనిల్‌కు ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో అతను అనిల్‌ను మెట్రో పాలిటన్ కోర్టుతో పాటు పోలీస్ కమిషనర్ దగ్గరకు తీసుకెళ్లాడు. అనిల్ అక్కడ తన గోడు వెల్లబోసుకున్నాడు. పోలీస్ కమిషనర్ ఈ ఘటనపై ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. 500 రూపాయలకు బదులుగా 10,00,500 రూపాయలు అని తప్పుగా పడినట్లు తేలింది. దాన్ని సరిచేస్తామని అధికారులు అనిల్‌కు భరోసా ఇచ్చారు. దీంతో అనిల్ ఊపిరి పీల్చుకున్నాడు.

# కమీషన్ల కాంగ్రెస్!

మొదటిపేజీ తరువాయి..

మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఖేల్ ఖతం!

మొదటిపేజీ తరువాయి..

చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనే టట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

# రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం

మొదటిపేజీ తరువాయి..

చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ ఫైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతి క పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు.

# టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

మొదటిపేజీ తరువాయి..

కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యునిస్టులు నాపై విరుచుకుపడ్డారు.. నాపై విమర్శలు చేశారు.. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ నేడు స్టేట్‌మెంట్ ఇచ్చారు అని గుర్తుచేశారు.. తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.. అయితే, ఇప్పుడు అంత సమయం లేదని.. త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం చంద్రబాబు న్నారు.. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్న చంద్రబాబు.. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఎకనమీ పెరిగి.. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని వ్యాఖ్యానించారు.. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం

మొదటిపేజీ తరువాయి..

జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

# ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని అనలేమా?

- శాసనసభలో అధికార పక్షంపై నిప్పులు చెరిగిన కేటీఆర్
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని కేటీఆర్‌పై భట్టి ఫైర్
- రేవంత్ 50 కోట్లిచ్చి పదవి కొన్నడని కోమటిరెడ్డి అన్నట్లు మేం అనలేమా?
- 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నరు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** శాసనసభలో అధికార పక్షంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేటీఆర్‌ను ఉద్దేశించిన డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు మిగతా సభ్యులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మేం సభను ప్రోవోక్ చేయాలనుకుంటే చేయొచ్చు. 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. 20 శాతం కమీషన్ అని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారు అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. తర్వాత కేటీఆర్‌కు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 2009 నుంచి కలిసి పనిచేస్తున్నాం. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను తొలిసారి ఎమ్మెల్యేగా వచ్చాను. ఆయనతో మాకు ఫ్రెండ్‌షిప్ ఉంది. గత 16 ఏండ్ల నుంచి ఆయనతో కలిసి పని చేస్తున్నాం. భట్టి గారంటే గౌరవం ఉంది. పెద్దన్నలాగా గౌరవిస్తాం. ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. దాని మీద చర్చ తీసుకోండి అని రెవెన్యూ మినిస్టర్‌ను కోరాను. 20 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేశారు.దాని మీద చర్చ తీసుకోమని అడిగాను. రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్న మాటలు మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలు!

- రిజర్వ్ ఫారెస్ట్ అని, జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం
- అక్కడ పులులు, సింహాలేమీ లేవని వెల్లడి
- ప్రజాప్రతినిధులెవరికీ ఉపఎన్నికల గురించి ఆందోళన వద్దు
- ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది
- తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపులను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఆ భూమిని దక్కించుకునే ప్రయత్నాలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధికి కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, అందులో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు సింహాలేమీ లేవని, కొన్ని గుంట నక్కలు ఆ భూమి చుట్టూ చేరి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆ భూమిని అభివృద్ధి కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ అలాంటిదేమీ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులెవరికీ ఉప ఎన్నికలు వస్తాయనే ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇలాంటి అంశాల మీద దృష్టి సారించకుండా ప్రజా సమస్యలపై పని చేయాలని హితవు పలికారు. తాను రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించానని ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధి లో ఉందని, తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతుల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన



**భద్రాద్రి కొత్తగూడెం- నీలగిరివార్త :** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.నాశిరకం నిర్మాణం చేయడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని అంటున్నారు. ఓ పాత భవనంపై మరో నాలుగు అంతస్థులు కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది పంచాయతీ సిబ్బంది నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించడంతో అప్పటి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. ఒకవేళ భవనం ప్రారంభోత్సవమై భక్తులు ఉండి ఉంటే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం పనులు జరుగుతున్న సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే భవన యజమాని భార్య చెబుతున్న ప్రకారం.. ఇద్దరు కూలీలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శిథిలిలాల కింద ఎంత మంది ఉన్నారనేది తొలగింపు తరవాత బయటపడనుంది. నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు.

# భూభారతిపై వాడీవేడి చర్చ

- భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా
- ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పదే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి..

పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.



# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ ఫలితాలు

- ముగిసిన సంవత్సరాంతపు పరీక్షలు
- 9,96,971మంది విద్యార్థులు హాజరు
- ఏప్రిల్ 10వ తేదీవరకు మూల్యాంకనం పూర్తి

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# సీతక్క హోంమంత్రి!

మొదటిపేజీ తరువాయి..

తరువాత విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా, అసెంబ్లీ వేదికగా అధికార పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకొనే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో ఆరు స్థానాలు భర్తీ చేసే అవకాశం ఉన్నా, ఒక స్థానం ఖాళీ ఉంచాలని నిర్ణయించారు. అయిదుగురిని సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసారు. మైనార్టీ కోటాలో హైదరాబాద్ నుంచే ప్రాతినిధ్యం ఇవ్వాలని భావిస్తున్నారు. ఇదే అంశం పైన ప్రస్తుతం చర్చ సాగుతోంది. ఉగాది వరకు మంచి రోజులు లేవని, ఈ నేపథ్యంలో ఉగాది రోజు కొత్త మంత్రులు ప్రమాణం చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఖరారు అయినట్లుగా చెబుతున్న వారిలో రెండు రెడ్డి, ఒక బీసీ, ఒక ఎస్సీ, ఒక మైనార్టీకి అవకాశం దక్కనుంది. రెడ్డి సామాజిక వర్గం నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి పేర్లు విన్పిస్తున్నాయి. అయితే, రాజగోపాల్ రెడ్డి సోదరుడు వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉన్నా రు. నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి వర్గానికి చెందిన వారే మంత్రులుగా ఉండటంతో రాజగోపాల్ రెడ్డికి అవకాశం పైన తుది వరకు సస్పెన్స్ కొనసాగే అవకాశం ఉంది. దీంతో, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తమ వంతు ప్రయత్నాలు చేసుకున్నారు. వీరిలో ఒకరికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి దక్కనున్నట్లు చెబుతున్నారు.

### మంత్రుల ఎంపికలో సీఎం ఫార్ములా

ఎస్సీకి సంబంధించి మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్ పేరే దాదాపు ఖరారైనట్లు చెబుతున్నారు.బీసీల నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాకిటి శ్రీహరి పేరు ఖరారైనట్లుగా సమాచారం. మున్నూరు కాపు వర్గానికి అవకాశం ఇవ్వాలని భావిస్తే ఆది శ్రీనివాస్ కు ఛాన్స్ దక్కనుంది. ముస్లిం సామాజిక వర్గానికి సంబంధించి మంత్రివర్గం లోకి తీసుకోవడానికి ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్ ఒక్కరే చట్టసభల్లో అందుబాటులో ఉన్నారు. కొత్త మంత్రుల రాకతో శాఖల మార్పు పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండనున్నాయి. హోం శాఖను ఎస్టీ మహిళ సీతక్కకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. వైఎస్, రోశయ్య, కిరణ్ హయాంలో సబితా హోం మంత్రిగా పని చేసారు. ఆ తరువాత ఏపీలో 2019 నుంచి 24 వరకు ఎస్సీ మహిళలే హోం మంత్రులుగా వ్యవహరించారు.

### సీతక్కకు హోంశాఖ

ప్రస్తుతం ఏపీలో ఎస్సీ వర్గానికి చెందిన అనిత హోం మంత్రిగా కొనసాగుతున్నారు. దీంతో, తెలంగాణలో ఎస్టీ వర్గానికి చెందిన మహిళ సీతక్కకు ఈ శాఖ అప్పగించాలని ఇప్పటికే డిసైడ్ అయినట్లు సమాచారం. కాగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ అంటే ఇష్టమని తాజాగా వ్యాఖ్యానించారు. ఇక విద్యాశాఖ వివేక్ కు అప్పగిస్తారని తెలుస్తోంది. వాకాటి శ్రీహరికి బీసీ సంక్షేమ శాఖ కేటాయిస్తారని సమాచారం. ఇక మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్ రెడ్డికి అప్పగిస్తారని పార్టీ నేతల సమాచారం. ఢిల్లీ పర్యటన సమయం లోనే పార్టీఅధినాయకత్వం తో రేవంత్ సామాజిక వర్గాల వారీగా మంత్రి పదవులు శాఖల కేటాయింపు పైన నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్‌పై కోపం రైతులపై చూపిస్తున్న ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47,000 ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్ప టికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# శ్రీవిశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం



మార్చి 26 (నీలగిరి వార్త)
భువనగిరి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు గారు మాట్లాడుతూ హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారు ఉగాది పండుగ తరువాత వచ్చే వర్షాకాలంలో వర్షాలు పడే కాల విధానాన్ని తెలియ చేసి పాడిపంటలు హిందువుల పండుగ కార్యక్రమాలు తెలియజేసి మానవుని రోజువారి దినచర్య పంచాంగం పై ఆధారపడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వరరావు గారు జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్ గారు గౌరవ సలహాదారులు పల్లెం కృష్ణమూర్తి గారు దానం రామేశ్వరరావు మధు రావు శ్యాంసుందర్రావు మణిశర్మ గారు పాదరాజు ఉమా శంకర్ గారు, పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి గారు, పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్ శర్మ గారు నారాయణ మణికంత శర్మ గారు, కార్యవర్గ సభ్యులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ గారు సజ్జల రామకృష్ణ శర్మ గారు పుట్టపాక భీష్మ శర్మ వేణు శర్మ నరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రిని కోల్పోయిన విషాదంలోనూ పరీక్ష రాసిన పదో తరగతి విద్యార్థి



బిక్కనూర్ మార్చి 26 (నీలగిరి వార్త)
బిక్కనూర్ మండల కేంద్రానికిచెందిన సత్యం బుధవారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అయితే, కీర్తనకు అదే రోజు పదో తరగతి పరీక్ష ఉండటంతో ఆమె కన్నీళ్లను తుడుచుకుని, తండ్రి మరణాన్ని దిగమింగుతూ పరీక్ష రాయడానికి వెళ్లింది. అంతటి బాధలోనూ పరీక్షకు హాజరైన ఆమెను తోటి విద్యార్థులు ఓదార్చారు. పరీక్ష కేంద్రానికి వచ్చిన పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు కీర్తన ధైర్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆమెకు భరోసా ఇవ్వడానికి ఉపాధ్యాయులు, బంధువులు ముందుకు వచ్చారు. తండ్రి మృతితో కీర్తన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు ఆమె కుటుంబాన్ని ఓదార్చుతున్నారు. పరీక్ష రాసిన తర్వాత ఆమె తండ్రికి చివరి చూపు ఇచ్చేందుకు వెళ్లిన కీర్తన ఆ వాతావరణాన్ని మరింత హృదయ విదారకంగా మార్చింది. ఇలాంటి సమయంలో కూడా కీర్తన పరీక్ష రాయడం ఆమె పట్టుదల, చదువుపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ఈ సంఘటనను చూసిన వారంతా కీర్తన ధైర్యానికి అభినందనలు తెలిపారు.

# అఘోరీతో బీటెక్ యువతి జంప్

## మరో లేడీ అఘోరీగా మారబోతుందా....



కూకట్ పల్లి మార్చి 26 నీలగిరి వార్త
తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ గురించి తెలియని వారు ఉండరు. ఆ మధ్య ఆమె వరుసగా ఆలయాలకు వెళ్లి అక్కడ నానా హంగామా చేసింది. అయితే కొద్దిరోజులుగా ఆమె పెద్దగా కనిపించడం లేదు. అయితే తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో బిటెక్ చదువుతున్న విద్యార్థిని అఘోరీగా మారటానికి ఇంటిలో నుంచి వెళ్ళిపోవడం కలకలం రేపుతోంది.
ప్రియదర్శిని కాలేజ్ లో బిటెక్ చదివిన విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం మంగళగిరికి వచ్చిన లేడీ అఘోరీతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొద్ది రోజుల పాటు విద్యార్థిని ఇంట్లోనే అఘోరీ బస చేసింది. ఆ క్రమంలో అఘోరీకీ, యువతికి మధ్య సాన్నిహిత్యం పెరిగింది.
రెండు రోజుల క్రితం మేజర్ అయిన యువతి తాను అఘోరీగా మారటానికి హైదరాబాద్ వెలుతున్నట్లు పోలీసులకు చెప్పి వెళ్ళింది. తాను మేజర్‌ను అని, అయితే తన తల్లిదండ్రులకు తాను అఘోరీగా మారటం ఇష్టం లేదని దీంతో ఇల్లు విడిచి వెళ్ళిపోతున్నట్లు చెప్పింది.
తండ్రి కోటయ్య పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అంతకుముందే ఆ యువతి పోలీసులకు తాను వెళ్ళిపోతున్నట్లు చెప్పడంతో అదే విషయాన్ని పోలీసులు తల్లిదండ్రులుకు చెప్పారు.

# మీనాక్షి నటరాజన్‌తో కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్తా ముఖాముఖి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



బుధవారం 26/03/2025 రోజున న్యూ ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కార్యాల యంలో ఏఐసిసీ తెలంగాణ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ తో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్తా ముఖాముఖి సమావేశం లో పాల్గొని పార్టీ స్థితిగతుల పై చర్చించి పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపు కు కృశి చేయాలని మీనాక్షి నటరాజన్ తెలిపారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయవంతం చేసి ప్రజలకు వివరించాలని తెలిపారు. గజ్వేల్ మాజీ శాసనసభ్యులు సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి, భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొడెం వీరయ్య పాల్గొన్నారు.


NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 27-3-2025




# ఇక జర్నలిస్టులు అనే జీవులు కనిపించకుండా పోతారా..?

కూకట్ పల్లి మార్చి 26 నీలగిరి వార్త
రిపోర్టర్లు లేరు, సబ్ ఎడిటర్లు లేరు.. ప్రూఫ్ రీడర్లు లేరు పేజీ మేకప్ ఆర్టిస్టుల్లేరు.. ఫోటోగ్రాఫర్లు లేరు.. ఐనా సరే, డెయిలీ పేపర్ పబ్లిషైంది ప్రింట్ ఎడిషన్, డిజిటల్ ఎడిషన్ మార్కెట్‌లోకి వచ్చేశాయి.
%నిజం%ొ% "ఇల్ ఫోగ్లియో" అనే ఇటాలియన్ పత్రిక తొలిసారిగా పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) సాయంతో ఒక ఎడిషన్‌ను ప్రచురించడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం 2025 మార్చి 18 నుంచి ప్రారంభమైంది, ఒక నెలపాటు కొనసాగుతుంది. %అంటే ఇక జర్నలిస్టులు కనిపించరా..? ఆ వృత్తికి మంగళం పాడిన ట్టేనా..? వీళ్లందరూ వేరే వృత్తులు వెతుక్కోవల్సిందేనా..? అసలే ప్రింట్ మీడియా రోజులు లెక్కపెట్టుకుంటోంది%ొ% ఇక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కూడా పిడుగుపాటుగా మారనుందా..?
అనేక రంగాల్లో ఎఐ ప్రవేశించాక కొలువులు పోతున్నాయి%ొ% ఎఐ ఆ స్థానాల్ని ఆక్రమిస్తోంది%ొ% జర్నలిజం గతి కూడా అంతేనా..? ఇదీ ఓ ప్రశ్న%ొ% ముందుగా ఆ ఎఐ డెయిలీ గురించి నాలుగు ముక్కలు. %ఈ ప్రత్యేక ఎఐ ఎడిషన్, "ఇల్ ఫోగ్లియో ఏఐ" (%×శ్రీ ఖీశీస్త్రశ్రీఱశీ-ూ×%) పేరుతో, నాలుగు పేజీలతో కూడిన ఒక సప్లిమెంట్‌గా రూపొందించబడింది, ఈ పత్రిక రోజువారీ వార్తలు, విశ్లేషణలు, సంపాదకీయాలు మరియు పాఠకుల నుంచి వచ్చిన లేఖలను కూడా %ూ×% ద్వారా రూపొందించింది.
ప్రాజెక్ట్ ఉద్దేశం : ఈ ప్రయోగం జర్నలిజంలో %ూ×% యొక్క ప్రభావాన్ని పరీక్షించడానికి మరియు దాని ఉపయోగాన్ని ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి రూపొందించబడింది. పత్రిక సంపాదకుడు క్లాడియో సెరాసా (%జశ్రీఖబఱశీ జవతీఝఝ%) దీనిని "జర్నలిజాన్ని పునరుజ్జీవింపజేయడం" కోసం ఒక అవకాశంగా చూశారు, అది దాన్ని నాశనం చేయడానికి కాదని పేర్కొన్నారు.
కంటెంట్ : మొదటి ఎడిషన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఒక కథనం, "పుతిన్, ది 10 బిట్రేయల్స్" అనే వ్యాసం (రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యొక్క 20 ఏళ్ల వాగ్దాన ఉల్లంఘనలు), ఇటలీ ఆర్థిక వ్యవస్థ గురించి ఒక సానుకూల కథనం, మరియు యువ యూరోపియన్లలో "సిచుయేషన్‌షిప్స్" (స్థిరమైన సంబంధాలకు దూరంగా ఉండే ధోరణి) గురించిన విశ్లేషణ ఉన్నాయి.
చివరి పేజీలో %ూ×% రాసిన పాఠకుల లేఖలు కూడా ఉన్నాయి, వాటిలో ఒకటి "%ూ×% మనుషులను నిష్ప్రయోజనం చేస్తుందా?" అని ప్రశ్నించింది.
ప్రక్రియ : జర్నలిస్టులు %ూ×% టూల్స్‌కు ప్రశ్నలు వేయడం, ఆ సమాధానాలను చదవడం మాత్రమే చేశారు. వ్యాసాలు, శీర్షికలు, కోట్స్, సారాంశాలు అన్నీ %ూ×% ద్వారా రూపొందించబడ్డాయి. వ్యాసాలు స్పష్టంగా, వ్యాకరణ దోషాలు లేకుండా ఉన్నప్పటికీ, మానవుల నుంచి నేరుగా కోట్స్ లేకపోవడం ఒక పరిమితిగా కనిపించింది.
ప్రభావం : మొదటి రోజు పత్రిక అమ్మకాలు 60% పెరిగాయని సెరాసా తెలిపారు. ఈ ప్రయోగం కొత్త పాఠకులను ఆకర్షించింది మరియు జర్నలిజంలో %ూ×% యొక్క సామర్థ్యంపై చర్చను రేకెత్తించింది.
ఐతే నిజంగానే ఇది జర్నలిజానికి చరమగీతం పాడుతుందా సమీప భవిష్యత్తులో%ొ% ఇదీ అసలు ప్రశ్న%ొ% ఒక ఉదాహరణ ముందుగా చెప్పుకుందాం%ొ% ఎఐ ఆధారితంగా ఆమధ్య టీవీ న్యూస్ రీడింగ్ చేయించారు గుర్తుందా..? ఏమైంది..? దిక్కూమొక్కూ లేకుండా కొట్టుకుపోయింది ఆ ప్రయోగం ఒరిజినల్ ఒరిజినలే, ఆర్టిఫిషియల్ ఆర్టిఫిషియలే%ొ-ూ×% సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇల్ ఫోగ్లియో ప్రయోగం దీనికి ఒక ఉదాహరణ. %ూ×% సాధారణ వార్తల రచన, సారాంశాలు, డేటా విశ్లేషణలు వంటి పనులను త్వరగా, తక్కువ ఖర్చుతో చేయగలదు. కానీ, కొన్ని





కీలక అంశాల్లో జర్నలిస్టుల పాత్ర ఇప్పటికీ అనివార్యం%ొ
ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం : %ూ×% ఇంటర్వ్యూలు చేయలేదు, మానవ సోర్స్‌ల నుంచి సమాచారం సేకరించలేదు లేదా సంక్లిష్ట కథనాలను వెలికితీయలేదు. ఇవి జర్నలిస్టుల సృజనాత్మకత మరియు నైతిక ఆలోచనలపై ఆధారపడతాయి.
నైతికత మరియు బాధ్యత : %ూ×% వాస్తవాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు లేదా సందర్భాన్ని పట్టించుకోకపోవచ్చు. మానవ జర్నలిస్టుల ద్వారా వాస్తవాలను తనిఖీ చేయడం, నిష్పాక్షికతను నిర్వహించడం ఉంటుంది%ొ
సృజనాత్మకత : %ూ×% రాసిన వ్యాసాలు సాంకేతికంగా సరైనవైనా, మానవ జర్నలిస్టులు అందించే లోతైన అంతర్దృష్టి, భావోద్వేగ సంబంధం లేకపోవచ్చు.
సెరాసా అభిప్రాయం ఏమిటంటే..? "%ూ×% మానవులతో పోటీపడగలదు, కానీ దీర్ఘకాలంలో ఈ పోటీ సామర్థ్యాన్ని పెంచాలి" అని%ొ%. భవిష్యత్తులో, %ూ×% రొటీన్ పనులను చేస్తుండగా, జర్నలిస్టులు మరింత సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా ఆలోచించే పాత్రలకు మారవచ్చు. కాబట్టి, జర్నలిస్టుల అవసరం పూర్తిగా తొలగిపోకపోవచ్చు, కానీ వారి పనితీరు ఖచ్చితంగా మారుతుంది.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుంది


## విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు క్రీడలపై దృష్టి సారించాలి

## పోలీస్ అధికారులకు సిబ్బందికి వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఏఎస్పీ కార్యాలయం లో మట్లడుతు విధి నిర్వహణలో భాగంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని ఈ ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి వారు శారీరక మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ.ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ



కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్టేషన్ల సీఐలు ఎస్సైల తో కలిసి ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు షటిల్ ఆడుతూ అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతో పాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ డివిజన్



పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు శారీరక మానసిక దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు వీర ప్రసాద్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ఎస్సైలు మారుతి రమేష్ అంజయ్య, అశోక్ పృధ్వీధర్ గౌడ్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు జయ స్కూల్ నందు మెరుగైన విద్య

## ఘనంగా జయ బ్లాసూమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ సెలబ్రేషన్స్

## అందరిని ఆకట్టుకున్న చిన్నారుల ఆటపాటలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-
జయ కిడ్స్ స్కూల్ నందు చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించడం వలన విద్యార్థులు చక్కని సంస్కారవంతులుగా తీర్చిదిద్ద బడుతున్నారని జయ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం రాత్రి శ్రీరామ్ నగర్ నందు జయ బ్లాసూమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ సెలబ్రేషన్స్ కన్నులపండువగా నిర్వహించారు.
జయ స్కూల్ నందు విద్యార్ధిలోని మేధా శక్తి ని పెంచడానికి వారికి ఆటపాటలతో విద్యను అందిస్తున్నామని డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అన్నారు. చిన్నారులకు ఇచ్చే వివిధ ప్రోగ్రామ్‌లను తల్లిదండ్రులు కూడ భాగస్వామ్యులైతే చిన్నారులు మరింత తెలివిగా వుంటారని అన్నారు. తల్లిదండ్రులు శ్రద్ద తీసుకునే విద్యార్థులు చదువులో ముందంజలో వుంటున్నారని వారు అన్నారు. తమ స్కూల్ నందు సెకండ్ క్లాస్ విద్యార్థులకు ఇంగ్లీషు, హిందీ సినిమాలు, ప్రోగ్రామ్ లు చూపించడం వలన వారు హిందీ, ఇంగ్లీషు లో చక్కగా మాట్లాడుతున్నారని అన్నారు. జయ స్కూల్ నందు ఉపాధ్యా





యులు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి తల్లిదండ్రులను మించిన శ్రద్ద వహిస్తున్నారని అన్నారు. మారుతున్న కాలంతో పాటుగా ఆదునిక సాంకేతికను చిన్నారులకు తమ స్కూల్ నందు అందుబాటులో వుంచామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటి వద్ద ఆటలు, పాటలతో వారితో గడిపితే పిల్లలు మరింతగా హుషారుగా వుంటారని వారు అన్నారు. కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు చదవడం నేర్పించాలని అన్నారు. పిల్లలకు సెల్ ఫోన్ లు ఇచ్చి వారి భవిష్యత్తు పాడు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడీలకు క్యాబినెట్లో స్థానం కల్పించాలని కోరిన రామ్ సింగ్ నాయక్

## ఢిల్లీలో రాహుల్ గాంధీ సన్నితుడు సచిన్ రావు ను కలిసిన రామ్ సింగ్

దేవరకొండ నీలగిరి వార్త
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని నేడు ఢిల్లీలో కలిసి లంబాడీలకు క్యాబినెట్ లో అవకాశం కల్పించాలని కోరిన యూవజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్ అలాగే రాహుల్ గాంధీ సన్నిహితులు సచిన్ రావు ని కూడా ఏఐసీసీ కార్యాలయంలో కలసి వివరించి రాహుల్ గాంధీ దృష్టి కి తీసుకెళ్లాలని కోరారు.



# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రివర్గంలో చోటు కల్పించాలి



దేవరకొండ నీలగిరి వార్త
తెలంగాణ లంబాడి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లంబాడీలకు రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, ఎమ్మెల్యే బాలునాయక్ ని మంత్రి పదవి ఇచ్చి లంబాడీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ డిమాండ్ చేశారు, ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లంబాడీలు దాదాపు 32 లక్షల జనాభా , రాష్ట్ర జనాభాలో దాదాపు 18 శాతం లంబాడీ జనాభాకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రివర్గంలో స్థానం కల్పించి లంబాడీలను ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలో గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ లంబాడీల ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాపూ మల్ శెట్టి



నీలగిరి వార్త నారాయణఖేడ్. మార్చి 26:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గ పరిధిలోని కాంగ్టి మండలం ఎంకెమూరి గ్రామానికి చెందిన శ్రీదేవి జగన్నాథ్ వివాహం బుధవారం జరిగింది. విహహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మేకల గొర్రెల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపూ మల్ శెట్టి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈయనతో పాటు నారాయణఖేడ్ నియోజక వర్గ అధ్యక్షులు ఓం ప్రకాష్, మాజీ సర్పంచ్ నాగ్ శెట్టి పటేల్, దత్తు, పండరి రెడ్డి, హన్మంతు, సునీల్, పండరి ముదిరాజ్ నర్సప్ప తదితరులు ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు

### యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఇందుకుగాను 44.12 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహు అన్నారు ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి వ్యవసాయ రంగానికి నీరు, విద్య రంగాన్ని, అభివృద్ధిలో చేసిన దాఖలు లేవని అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య ,వైద్యము, ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో నూతన ప్రభుత్వంగా ఏర్పడిన సంవత్సరాలలోపు 59000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి హామీని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత విద్యా సంస్థలు కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇప్పటికే శంకుస్థాపన చేయడమైందని అన్నారు భీమదేవరపల్లి మండలంలో నవోదయ స్కూల్ ప్రపోజల్ లో ఉందని ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ఐటీ అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంత్రి కోట నుండి సిసి రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలకు సంఘ భవనాలకు అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో లో ట్రిబుల్ఐటీ విద్య సంస్థ నెలకొల్పడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మరియు ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు జరుగుతున్నప్పటికీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు ప్రపోజల్ లో ఉన్నాయని అన్నారు అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి శాతవాహన యూనివర్సిటీ అనుబంధంతో ఇంజనీరింగ్ కళాశాల హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొల్పడం చాలా హర్షించదగ్గ



విషయమని ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు కోసం కృషిచేసిన రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథక దరఖాస్తు గడువు పొడిగించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 5 వరకు మాత్రమే ఉండడంతో కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి అన్నారు.రేషన్ కార్డు లేని యువత ఆందోళన చెందుతున్నారు కావున వారికి అవకాశం కల్పించాలి గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక కాబడిన లబ్దిదారులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయింపులు కాగితాలకే పరిమితం కాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాల యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు బ్యాంకు లింకేజీ వలన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి కార్పొరేషన్ల ద్వారా నేరుగా యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా చూడాలి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.



## మడలేశ్వర జాతరకు హాజరైన చల్మెడ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ అర్బన్ మండలం చింతల ఠాణా గ్రామంలో బుధవారం జరిగిన మడలేశ్వరస్వామి కళ్యాణ మహా త్సవ జాతరకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి హాజయ్యారు. ఈ సందర్భంగా వారికి గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ వైస్ ఎంపిపి ఆర్.సి రావు, నాయకులు రాఘవ రెడ్డి, బండ నర్సయ్య బూర బాబు, చ్చెర్ల మురళి, లింగంపల్లి రాజయ్య, లింగారావు, అభిమన్యు, ముత్త మహేష్, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## సాధన స్వచ్ఛంద సంస్థ సమీక్షా సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న, మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
సమావేశంలో మాట్లాడుతూ,బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, బాల బాలికల అక్రమ రవాణా,బాల బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన వంటి వాటిపైన గత రెండు సంవత్సరాల కాలం నాటి ఎదుర్కొంటున్న సమస్యల పైన చెప్పడం అలాగే చట్టాల పైన అవగాహన గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కలిగి ఉండాలి. బాల్యవివాహాలు లేని గ్రామంగా మండలం గా తీర్చిదిద్దుటకు వ్యవస్థతో కలిసి పని చేయాలని తెలిపారు. మాజీ చైర్ పర్సన్ ఇందు ప్రియ సాధన సంస్థ ఎటువంటి సమస్య ఉన్న సహకరించడానికి మేము ముందుంటాము తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సాధన సీఈఓ. మురళీమోహన్, డిసిపిఓ ప్రవంతి, కోఆర్డినేటర్ వెంకటేష్, రాజేందర్, నరసింహ, మధుసూదన్, గిరిజ, షీ టీం సౌజన్య, జిల్లాల కమిటీ కోఆర్డినేటర్ సభ్యులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల నిరాహార దీక్ష సంఘీభావం తెలిపిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:మార్చ్ 26

చంపాపేట లో ఇజ్రాయెల్ అనే న్యాయవాది ని నడిరోడ్డు పై దారుణం గా హత్య చేసిన దోసులను వెంటనే అరెస్ట్ చేయాలని ,అడ్వకేట్ రక్షణ చట్టం తీసుకరావాలని ,41 ఏ .సీఆర్పీసీ ని (బి ఎన్ ఎస్ ఎస్ 30(3) ని అమెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రిలే నిరాహార దీక్ష ప్రారంభం అయ్యాయి. బుధవారం ఖని కోర్ట్ ఎదుట ఏర్పాటు చేసిన రిలే దీక్ష శిబిరాన్ని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ " రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని, న్యాయం కోసం పాటు పాటుపడే న్యాయవాదులకు రక్షణ లేకపోవడం అత్యంత విచారకరమని, గతంలో అడ్వకేట్ దంపతుల హత్య , నిన్నటికి నిన్న రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాదిని నడిరోడ్డు పై హత్య చేయడం పాశవిక చర్య అని, వెంటనే బాధ్యుల పై చట్టరీత్యా చర్య తీసుకొవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశం లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని, రక్షణ చట్టం బిల్లు ప్రవేశపెట్టేవరకు న్యాయవాదుల పోరాటాలకు పూర్తిగా మద్దతుగా వుంటామని" తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ తో పాటు నాయకులు ,సీని యర్ ,జూనియర్ న్యాయవాదులు నడిపల్లి కిషన్ రావు, చందాల శైలజ, అసంపల్లి రవీందర్, దేశెట్టి అంజయ్య , శ్రీనివాసరావు ,పెర్క మనోహర్ ,జూపాక వెంకట్, మచ్చకుర్తి కుమార్, రాగం శ్రీధర్ ,పెట్టం వెంకటేశ్వర్లు,కిరణ్ జీ ,పులిపాక రాజకుమార్, పూదరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా డైరీ 2025 ఆవిష్కరణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి , జిల్లా కార్యదర్శి, ఎమ్. నాగరాజు, సహాధ్యక్షులు చక్రధర్ మరియు జిల్లా కోశాధికారి శ్రీ.దేవరాజు, వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా నూతన డైరీ 2025 ని ఆవిష్కరించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎల్లవేళలా టీఎన్జీవోస్ అండగా ఉంటూ, సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే మీ సమస్యల పైన రాష్ట్ర టిఎన్జీవోస్ కమిటీకి తెలియజేస్తామని తెలిపారు.అనంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు అల్లావుద్దీన్, కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ఏజెన్సీ విధానాన్ని తక్షణమే రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా మినిమం పే స్కేల్ ఇవ్వాలని కోరారు. ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తరపున టిఎన్జిఎస్ అధ్యక్షుడికి కార్యదర్శి కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరుణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి రాజేందర్, సలహాదారుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పద్మ అనసూయ, మునీర్, ఇక్రమ్,ఇర్ఫాన్, పరమేశ్వరి, నాగేష్ , మనోజ్ తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ బిల్లుకు అవరోధాలు రాకుండా కేంద్రం ఆమోదించేలా పకడ్బందీ వ్యూహాన్ని బీసీలు అనుసరించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదంలో జాప్యం జరిగితే బీసీ సంఘాల ఉద్యమం ఉధృతం అవుతుంది.
త్వరితగతిన బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెను వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి..
ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్
అసెంబ్లీలో ఈ నెల 19 న ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 42 శాతం బీసీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో విద్యా,ఉపాధి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించుటకై ఆమోదించిన బిల్లుకు కేంద్రంలో ఎలాంటి అవరోధాలు రాకుండా ,ఈ పార్లమెంట్లోనే కేంద్రం ఆమోదించేలా పకడ్బందీగా వ్యూహాన్ని అనుసరించాలని రాష్ట్రంలోని బీసీ సంఘాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో చట్ట బద్ధము గా శాస్త్రీయంగా ఆమోదం పొందుటకు గాను అన్ని బీసీ కుల సంఘాలు బీసీ సామాజిక వేత్తలు మేధావులు ఉద్యోగ వ్యాపార వ్యవసాయ సంఘాలతో పాటుగా అన్ని వర్గాలకు చెందిన బీసీ లు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చే విధంగా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని నరేందర్ బీసీ సంఘాలను కోరారు. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు,పార్లమెంట్ ఆమోదం పొందేవరకు డిల్లీలోనే ఉన్నారని నరేందర్ గుర్తు చేస్తూ అదే తరహాలో అఖిల పక్ష నేతలను వెంటబెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీలో మకాం పెట్టాలని సిఎం గారికి మద్దతుగా, వారికి అండగా బీసీ సంఘాలు ఎల్ల వేళల ఉంటారని 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని త్వరిత గతిన అమలు చేసేందుకు కృషి చేయాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పార్ల మెంటు లో బిల్లు పెట్టి ఆమోదం తెలిపి గౌరవ రాష్ట్రపతి గారిచే ఆమోద ముద్ర వేయించి, భవిష్యత్ లో ఎలాంటి చట్టపరమైన చిక్కులు రాకుండా శాస్త్రీయంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంను పోలాస నరేందర్ కోరారు బీసీల అభ్యున్నతి కొరకు పదే పదే మాట్లాడుతున్న వివిధ రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం వచ్చిందని, పార్ల మెంటు లో బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా పొందిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జరిగే జాప్యం వలన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని నరేందర్ అన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ జరపాలి

నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 26 :
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాజమండ్రి పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించారు మంగళవారం రాజమండ్రిలో ఆయన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నపుడు గుర్తు తెలియనీ వాహనం ఢీకొట్టడంతో ఆయన అక్కడికి అక్కడే మృతి చెందాడు. రోడ్డుపై వెళ్తున్న కొందరు పోలీసులకు సమాచారం అందించారు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళి పోయింది. వాహనం ఢీకొట్టి వెళ్లిపోయిన వారినీ వెంటనే పోలీసులు పట్టుకొని చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ క్రైస్తవ యూత్ సంఘాసభ్యులు ప్రభుత్వనికి కోరారు.

## రాజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ తిరుమలగిరి సురేందర్ శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈఓ వినోద్ రెడ్డి ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజుల రాజన్న హుండీ ఆదాయం

### 1 కోటి 95 లక్షల 75 వేల 168 నగదు రూపాయలు



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 20 రోజుల హుండీలను బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ లో లెక్కించారు. స్వామివారికి 20 రోజులగా భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా ఒక కోటి 95 లక్షల 75 వేల 168 రూపాయల నగదు సమకూరినట్లు తెలిపారు బంగారం 287 గ్రాములు వెండి 18 కిలోల 500 గ్రాములు భక్తులు కానుకలుగా సమర్పించినట్లు ఆలయ అధికారులు ఈఓ వినోద్ రెడ్డి వెల్లడించారు.



## పెరుమాండ్ల రామకృష్ణకు సముచిత స్థానం కల్పించాలి



కూకట్ పల్లి మార్చి 26 నీలగిరి వార్త

పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న పేదల డాక్టర్
కే మ్యాక్స్ ద్వారా విద్య, వైద్యం,ఆర్థిక రంగాలలో తోడ్పాటు
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడిన రామకృష్ణ

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఉచితంగా,పేద వర్గాలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ కార్పొరేషన్ పదవిని కానీ ఎమ్మెల్సీగా కానీ నియమించి సముచిత స్థానాన్ని కల్పించాలని కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్)వైస్ చైర్మన్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కే మాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు విద్య,వైద్యం,ఆర్థిక,ఉపాధి రంగాలలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.గడచిన అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రామకృష్ణ కృషి చేశారని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు, ప్రజాప్రతినిధులు ఆయనకు పదవి రావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే మాక్స్ సభ్యులు మాదాసి రాజు,మాదాసి నవీన్,బిరు లక్ష్మణ్, జన్ను శ్రీకాంత్,పోలెపాక అనిల్,మాదాసి సిద్ధార్థ, మాదాసి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భువనగిరి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారు ఉగాది పండుగ తరువాత వచ్చే వర్షాకాలంలో వర్షాలు పడే కాల విధానాన్ని తెలియ చేసి పాడిపంటలు హిందువుల పండుగ కార్యక్రమాలు తెలియజేసి మానవుని రోజువారి దినచర్య పంచాంగం పై ఆధారపడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్ గౌరవ సలహాదారులు పల్లెం కృష్ణమూర్తి దానం రామేశ్వరరావు మధు రావు శ్యాంసుందర్రావు మణిశర్మ పాదరాజు ఉమా శంకర్ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి , పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్ శర్మ నారాయణ మణికంఠ శర్మ కార్యవర్గ సభ్యులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ సజ్జల రామకృష్ణ శర్మ పుట్టపాక భీష్మ శర్మ వేణు శర్మ నరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి కనబడడం లేదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణం, ధర్మశాల సమీపంలో నివసిస్తున్న మహమ్మద్ యూసుఫ్, తండ్రి పేరు హుస్సేన్, వయసు 45 సంవత్సరాలు, వృత్తి పెయింటర్, అనే వ్యక్తి తేదీ 23-03-2025 నాడు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో నుండి పెయింటింగ్ పనికి వెళ్తున్నానని, అతని భార్య అయిన సాఫీయ బేగం కు చెప్పి బయటకు వెళ్లిపోయి, ఇప్పటివరకు తిరిగి రాకపోయేసరికి, ఆమె అతని గురించి చుట్టుపక్కల మరియు తెలిసిన వారి వద్ద వెతికినా కూడా అతని జాడ దొరకనందున, ఈరోజు పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగింది. ఇతను ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు వైట్ షర్ట్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఇతని యొక్క ఆచూకీ తెలిసిన ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు కామారెడ్డి పట్టణ సీఐ 8712686145, 8712666242 తెలియపరచగలరు.

## మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని పల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా పరిశీలించాలని తెలిపారు. కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంటు అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి రహిత మండలంగా తీర్చిదిద్దడానికి బాధ్యతగా పనిచేస్తాం

.క్షయ వ్యాధి నివారణలో ఎల్కతుర్తి మండలానికి ప్రథమ స్థానం

.కలెక్టర్ నుండి పురస్కారం అందుకున్న ఎల్కతుర్తి ఎంపీడీఓ



ఎల్కతుర్తి నీలగిరివార్త ప్రతినిధి

ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా క్షయ వ్యాధి నివారణ మరియు స్థానిక పి హెచ్ సి వైద్య అధికారి డా. శ్రీనాద్ మరియు ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు ఎస్ హెచ్ జి లు మరియు ప%శీ%చాయితీ కార్యదర్శి శ్రీనివాస్ సహకారంతో అవగాహనా సదస్సులు ఫివరు సర్వేలు టీబీ నివారణకు వ్యాధుల నివారణకు క్యా%శీ%పు ల నిర్వహన ద్వారా 2024 సంవత్సరంగాను టీబీ ముక్తు(రహిత )గ్రామ పంచయితీలుగా ఎల్కతుర్తి మరియు సురార%శీ% ఎ%శీ%పికచేయబడినవి ఇదే విధంగా పంచాయితీ రాజ్ శాఖ మరియు వైద్య శాఖ కలిసి పరస్పర సహకారంతో పని చేస్తూ వ్యాధి రహిత మండలంగా పనిచేస్తామని యంపిడివో మరియు ప్రత్యేక అధికారి ఎల్కతుర్తి గారు తెలిజెస్తూ ఇట్టి అవార్డు రావడానికి సహకరించిన డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య గారికి మరియు జిల్లా టీబి కంట్రోల్ అధికారి హిమ బిందు గారికి డాక్టర్ శ్రీనాథ్ గారికి ఏఎన్ఎం లకు ఆశవర్కర్లకు పంకా శ్రీనివాస్ స్వప్నా సూరారం సానిటషన్ సిబ్బందికి అభినందనలు తెలీజేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే కట్టిన చర్యలు తప్పవు

### - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త :

హయత్ నగర్ డివిజన్ లోని కమలా నగర్ లో ఖాళీ ప్రదేశాల్లో పక్కనే ఉన్నటువంటి ఇళ్ల నుంచి చెత్తాచెదారం వెయ్యడం ద్వారా దుర్వాసనతో ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే చిన్నపిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని, సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి ఎవరైతే బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తున్నారో ప్రతి ఇంటికి వెళ్లి మరోసారి బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ముఖ్యంగా ఒకే బిల్డింగ్ లో ఓనర్స్ మరియు రెంటర్స్ ఉంటున్నప్పటికీ కేవలం ఓనర్స్ మాత్రమే చెత్తాచెదారాన్ని స్వచ్ఛ ఆటో లో వేస్తున్నారని, రెంటర్స్ మాత్రం కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని దీనికి పూర్తి బాధ్యత ఓనర్లది మాత్రమే అని వారు తెలిపారు. మరోసారి కాలనీవాసుల నుండి శానిటేషన్ పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టివి రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ,శానిటేషన్ సూపెర్వైజర్ రాజ్ కుమార్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## కాలనీవాసులకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేసిన వైన్స్‌లపై చర్యలు తీసుకోవాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త :

వనస్థలిపురం రైతు బజార్ సమీపంలో ఉన్నటువంటి సాయి సూర్య వైన్స్ హయత్ నగర్ డివిజన్లోని కమలా నగర్ కాలనీకి అనుకోని ఉండడంతో కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారిందని సమాచారం రావడంతో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం కాలనీవాసులతో కలిసి సాయిసూర్య వైన్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలానగర్ కాలనీకి అనుకొని వైన్స్ షాప్ ఉండడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రివేళలా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి కూడా భయపడు తున్నారని, కాలనీకి అనుకొని వైన్స్ ఉండడంతో కాలనీ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ తాగి మందు సీసాలు, మూత్ర విసర్జన చేస్తున్నారని అంతేకాకుండా తాగి రోజు పెద్ద పెద్ద అరుపులతో గొడవలు జరుగుతున్నాయని, తాగిన మద్యం మత్తులో గుర్తుతెలియని వ్యక్తులు కాలనీవాసుల గేట్లు , డోర్లు కొడుతున్నారని, కావున తక్షణమే కాలనీవాసులకు ఇబ్బందికరంగా ఏర్పాటుచేసిన సాయి సూర్య వైన్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ గారు ఫోన్ చేసి తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , కాలనీ అధ్యక్షులు టివి రావు , కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు , మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇస్తానన్న వెంటనే ఇవ్వాలని బిజెపి డిమాండ్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తానన్న 504000 రూపాయలు వెంటనే ఇవ్వాలని ముంపు గ్రామాలలో ఇంకా పెండింగ్ లో ఉన్న ఇండ్ల నష్టపరిహారం పట్టాలు, ప్యాకేజీ ఇచ్చి ముంపు గ్రామ నిర్వాసితులకు ఉపాధి చూపించగలరని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వం దృష్టికి చేరే విధంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్ ఏరెడ్డి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్ నర్సింగోజు శంకర్ ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎరుగోక్కుల రమేష్,తిప్పారవేని రాజు జింక శ్రీనివాస్ కార్యదర్శి కొలునురి సంజీవ్ రెడ్డి కోశాధికారి సోలంకి అరవింద్ అధికార ప్రతినిదులు కర్రె పవన్ విశ్వనాధం శ్రీధర్ దళిత మోర్చా అధ్యక్షుడు గంట మహేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొమ్మనబోయిన సంతోష్ యాదవ్ కార్యవర్గ సభ్యులు బొల్లు తిరుపతి తునికి అజయ్ భూత్ అధ్యక్షులు నాగుల సురేష్ గౌడ్ రెడ్డవెని రాజు బాలక్రిష్ణ ఎర్రం లక్ష్మీనర్సు నాయకులు గుండెకర్ల లక్ష్మణ్ పోచంపల్లి భాను చల్లా నర్సయ్య జ్వాల లక్ష్మారెడ్డి,దామోదర రెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి ముడికే రాములు నాంపల్లి తిరుపతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్‌గా మంగా రామ్ చందర్





కూకట్ పల్లి మార్చి 26 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ స్థాయిలో, దళిత సంఘాల ఐక్య వేదిక ఎన్నికలు జరిగాయి, ఈ ఎన్నికల్లో దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్‌గా నూతనంగా, మంగా రాంచందర్ ఎన్నిక య్యారు. కాగా జనరల్ సెక్రటరీగా మేకల ఎల్లయ్య, ట్రెజరర్ రత్నం, గౌరవ అధ్యక్షులుగా, మీసాల బుచ్చయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజయ్య. మాజీ అడ్వైజర్స్, కిషన్ రావు. సత్య నారాయణ మాజీ, చైర్మన్ అశోక్, సత్యనారాయణ, బుచ్చన్న, సత్తయ్య, యాదగిరి, సత్తయ్య.మహిళా నాయకురాలు, ఎలుక అరుణ లత లక్ష్మి, మైసమ్మ, సుగుణమ్మ. 131. డివిజన్ నాయ కులు. భింగి. లక్ష్మి నారాయణ. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తోటి తరగతి స్నేహితుడికి 50 కేజీల బియ్యం సహాయం చేసిన తోటి స్నేహితులు



కూకట్ పల్లి మార్చి 26 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నీరుకుళ్ళ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2013-14 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మకూరు మండల యూత్ జనరల్ సెక్రెటర పిట్టల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆమె మరణం పట్ల పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ప్రదీప్ తల్లి అకాల మరణం చెందడం బాధాకరమని వారు అన్నారు. తోటి స్నేహితుల సహాయంగా 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ప్రదీప్ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు.అఖిల్, శ్రీకాంత్, ప్రశాంత్, మహేష్, సాగర్, జగన్, అరవింద్, విష్ణు, పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- నీల నాగరాజు
- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



జిల్లా కేంద్రంలో నీట్, ఎప్ సెట్,ఎంసెట్ కోచింగ్ సెంటర్ల పేరుతో అనుమతులు లేకున్నా ఇష్టారీతిన నడుపుతున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ వసతి కల్పిస్తామని,విషయ పరిజ్ఞానం లేని నిపుణుల తో నడిపిస్తూ కూడా,మంచి అనుభవం ఉన్న వారని మభ్యపెడుతూ విద్యార్థులని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ఇంటర్మీడియట్ పూర్తి అయిన కళాశాల ల్లోని విద్యార్థులని సర్టిఫికెట్‌ల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ అదే కళాశాలల్లో ఇష్టారీతిన కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.లేని పక్షంలో మేమె వెళ్లి కోచింగ్ సెంటర్లని బంధు చేపిస్తామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## సమగ్ర,సంతులిత , అభివృద్దే నా ధ్యేయం పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

రూ.98 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన :- చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేశారు.

భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం ఐ జి కాలనీ లో రూ. 98 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 98 లక్షల 50 వేల రూపాయల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఎం ఐ జి కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు 98 లక్షల 50 వేల రూపాయల తో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు, మరియు వరద నీటి కాల్వ నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని. చైర్మన్ గాంధీ గారు అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్ని వేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఎంఐజి కాలనీ శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చైర్మన్ గాంధీ పునరుధ్ఘాటించారు.



శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :
మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.%వీ×+% కాలనీ రూ.49.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు

1.%వీ×+% కాలనీ రూ.49.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మబిక్షం 14వ వర్ధంతి

**నివాళులర్పించి సేవలను కొనియాడిన సిపిఐ నాయకులు**



దేవరకొండ నీలగిరి వార్త

దర్మాబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో సిపిఐ,గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి,గీత పనివారుల సంఘం డివిజన్ అధ్యక్షులు కుంభం జయరాములు అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ...ధర్మ బిక్షం చిన్ననాటి నుండి విప్లవ భావజాలం కలిగి ఉండి దేశ స్వాతంత్రతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసిన ఘన చరిత్ర ధర్మ బిక్షం కు ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత పనివారుల సంఘం డివిజన్ అధ్యక్షులు కుంభం జయరాములు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి ఏ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

**కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి**

**సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం, ప్రభుదాస్**

**జిల్లా పాస్టర్ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ మామిడి శాంసన్**

**జిల్లా అధ్యక్షులు మీసాల ప్రభుదాస్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి సమీపంలో అనుమానాస్పద రీతిలో మరణించిన క్రైస్తవ మత ప్రభోధకులు పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు బాప్టిస్ట్ చర్చిపాస్టర్ రెవరెండ్ ఎం,ప్రభుదాస్, చైర్మన్ రెవరెండ్ మామిడి శాంసన్



అన్నారు. జిల్లా కేంద్రంలోని బుధవారం నాడు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాదు లో నివాసం వుండె పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మంగళవారం నాడు మరణించిన సంఘటనపై అనేక అనుమానాలకు తావిస్తుందని, గతంలో పాస్టర్ ప్రవీణ్ ను చంపుతామని బెదిరింపులు వచ్చాయని, కాబట్టి ఈ సంఘటనపై పోలీసులు సమగ్రంగా న్యాయ విచారణ జరపాలని విచారణలో హత్యని తేలితే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్రీస్తు మార్గాన్ని బోధిస్తూ సేవలందిస్తున్న ప్రవీణ్ మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ బైక్ పై ప్రయాణం చేయడం తో పాటు బైక్ ప్రమాదానికి గురైన సంఘటనలో అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ ఎవ్వరిని మతం మార్చుకోమని బలవంతం చేయలేదని, ప్రముఖ దేవుని సేవకులుగా ఆయన ఏసుక్రీస్తు బోధనలు చేసేవారని, తమకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం తాము తమ మతం ప్రచారం చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను పరిరక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ సలహాదారులు పి. మరియన్న జవహర్ పాల్, సాయిని జాకబ్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి దానియేల్, పి. వీరేశం, పి. సంజీవ, పి. ప్రసన్న, సత్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన సొంత నిధులు రూ 20లక్షలు కేటాయించి 2023 ఆగస్టులో శంఖుస్తాపన చేశారని, తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సుంకరి శ్రీనివాస్, బెల్లి నర్సయ్యలు అన్నారు. బుధవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో నిలిచిపోయిన భవన నిర్మానాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. ఈ విషయమై మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి విన్నవించగా వెంటనే భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భవన కాంట్రాక్టరు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఆయనను టెర్మినేట్ చేసి మరో కాంట్రాక్టర్ కు పనులు అప్పగించాలని తెలుపగా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భవన నిర్మాణంకు పూర్తి స్తాయిలో నిధులు కేటాయిస్తానని తనవంతు సహకారం అందిస్తానని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అధికారులు వెంటనే ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మానాన్ని వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదుల శంకరయ్య, ఎన్.చిన్న సైదులు, ఎం.డి.పాషా, బత్తుల దశరథ, గడ్డం క్రుపాకర్రెడ్డి, ఎం.డి.ఖదీర్, వీరయ్య, నందిపాటి నర్సయ్య, జంగం ప్రభాకర్, గోలి కేశవరెడ్డి, కర్ర భిక్షం రెడ్డిలు పాల్గొన్నారు.

# లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో పనిచేయాలి

**పోలీసు వారి సూచనలు పాటించాలి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని ఘనంగా సన్మానించిన లైట్ మోటర్ వెహికిల్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రయాణీకులను క్షేమంగా గమ్య స్థానానికి చేర్చాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. నలభై సంవత్సరాల నుండి లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లవేళలా అండగా నిలిచిరాని, డ్రైవర్లంటె దామోదర్ రెడ్డి కి ఎనలేని ప్రేమ అని అన్నారు. బస్టాండ్ దగ్గర డ్రైవర్లకు అడ్డా ఏర్పాటు చేయడానికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి , సర్వోత్తమ రెడ్డి సహకారం అందించారని, కాబట్టి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలని అన్నారు. మోటర్ వెహికిల్ ఓనర్లు ఎన్నో కష్టాలు పడి వాహనాలు కొనుగోలు చేసి నడిపిస్తున్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని, వారి ఎటువంటి సమస్యలు వచ్చినా తమ సహకారం వుంటుందని పోలీసు శాఖ వారి నియమనిబంధనలు పాటించాలని అన్నారు. క్యాబ్ డ్రైవర్లు అందరూ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు కూడ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకునే విధంగా పనిచేయాలని అన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయడానికి డిపో మేనేజర్ తో మాట్లాడినట్లు చెప్పారు. అంతకుముందు లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని ఘనంగా సన్మానించారు. సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్ నుండి కొప్పుల వేణారెడ్డిని ఊరేగింపుగా భారీ ర్యాలితో మోటర్ వెహికిల్ డ్రైవర్లు పెద్దసంఖ్యలో బాణాసంచా కాల్చుతూ కుడుకుడ రోడ్ మీదుగా కొత్తబస్టాండు వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా దారిపొడుగునా కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్దసంఖ్యలో కొప్పుల వేణారెడ్డి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త బస్టాండ్ అడ్డకు పునర్జన్మ ఇచ్చింది రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని చెప్పారు. ఐదు లక్షల విలువ చేసే రోడ్డు వేయమని చెబితే గత ప్రభుత్వంలో నిధులు లేవని అన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వెంటనే ఐదు లక్షలు మంజూరు చేయగా బాక్స్ కాలువ నిర్మాణం వెంటనే జరిగిందని, మన ప్రజా ప్రభుత్వంలో పనులు వెంటనే జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, జావిద్ బేగ్, వేములకొండ పద్మ, గుణగంటి వంశి, రావుల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్ , డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కోశాధికారి షారుక్, జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షులు కాసాని పాపన్న, కప్పల ఉపేందర్, మొండికత్తి వెంకన్న, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ్యానికి తీరనిలోటు

**నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ శ్రావణ్ కుమార్**

మునగాల ప్రతినిధి(పాతకోట్లనాగరాజు) నీలగిరివార్త:మార్చి

మునగాల: క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పనిచేస్తున్న పగడాల ప్రవీణ్ మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకానికి తీరని లోటని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ కేంద్రంలో ప్రధాన కూడలి అయిన వై.జంక్షన్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు గాని ప్రపంచ వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మతఛాంద సవాదులు చేసిన కుట్రలో భాగమేనని ఆయన దుయబట్టారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిణామాలు మరల పునరావృతం కాకుండా రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు క్రైస్తవ పాస్టర్లకు తగు రక్షణ కల్పించి న్యాయం




చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.జోసఫ్,జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ జె.జె. శామ్యూల్ సన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు పంది తిరుపతయ్య,గుండెపంగు రమేష్,పి.పాల్ చారి,షేక్ కొర్నేలి బాబు,రాముజెకర్యా,రామారావు, దానియేలు, శామ్యూల్ పీటర్, సైమన్,రాజేష్, ఆమోసు,గాబ్రియేలు ఆయా మండలాల క్రైస్తవనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "పదో తరగతిపరీక్షా కేంద్రాలను పరిశీలించిన "తహసిల్దార్" ఎంపీడీవో" మండల విద్యాధికారి"ఎస్సై"



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 26

మునగాల:మండలకేంద్రంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల మరియు న్యూ ప్రజ్ఞ హైస్కూల్ నందు,జరిగే పదవ తరగతి విద్యార్థులపరీక్షకేంద్రాలను బుధవారం మునగాల మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు,ఎస్సై బి ప్రవీణ్ కుమార్లు పరిశీలించారు. అనంతరం ఇన్విజిలేటర్లతో మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## 30న జరిగే ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాక సందర్భంగా జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ఆకస్మికంగా బుధవారం పరిశీలించారు. సభాస్థలి వద్ద ఏర్పాటు చేస్తున్న సెక్టార్లను,అక్కడ ఏర్పాటు చేస్తున్న అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించారు.వి ఐ పి పార్కింగ్,హెలిపాడు వద్ద పరిసరాలను చుట్టు ప్రక్కల పరిశుభ్ర పరచాలన్నారు. హెలిపాడు నుండి సభావేదిక వరకు అప్రోచ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి క్యూరింగ్ చేయాలని తెలిపారు.ఫ్లైడ్ లైట్ల ఏర్పాటు త్వరగా పూర్తిచేయాలన్నారు. పార్కింగ్ స్థలాలను శుభ్రం చేసి బారికెట్స్ ఏర్పాటు చేయాలన్నారు.పార్కింగ్ ప్లేస్ ల నుండి సభా స్థలం వరకు అన్ని రోడ్లు ఎలాంటి ఆట ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ నాగార్జున్ రెడ్డి, కమలాకర్,కవితా,సైదులు సురేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆన్ లైన్ బెట్టింగ్‌కు బానిసకావొద్దు

**బీసీయువజనసంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)
నీలగిరివార్త:మార్చి 26

మునగాల: మునగాల మండల యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలునాశనంచేసుకొనిప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,బీసీ యువజనసంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు,అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాలమీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్లయువతలో దీని వ్యసనం పెరుగుతుందనిఆవేదనవ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమపిల్లల కదలికలపై నిఘాపెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని



కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటిఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారనిఆశతోఉన్నారని, అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలుచేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల, పెద్దలగురువులమాటలు విని ప్రయోజకులుగాఎదగాలన్నారు. పిల్లలుఉన్నతశిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, బాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ బిక్షానికి ఘన నివాళులు



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 26:

దివంగత ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం వర్ధంతి సందర్భంగా బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు పెదగాని రాఘవేంద్ర,మాదగానిసత్తయ్య మాట్లాడారు దున్నేవానికి భూమి,గీసేవానికే తాటి చెట్టు కావాలని నినాదంతో గీత కార్మికులను ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు చేసిన ఘనత ధర్మ బిక్షానికే దక్కిందన్నారు. యువజన విద్యార్థులు ఆయన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో బడుగు బలహీన వర్గాలకు సేవలు చేయాలని,ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, పెద్దగోని నరేందర్, ముత్యాలు, మాదగాని రామస్వామి, భీమ గాని యాదయ్య , పెద్ద గొని సత్తయ్య ,భీమగాని శివరాం ,మాదగాని వెంకటేష్ కాగిత యాదయ్య, భీమగాని అజయ్, పెద్దగోని మనోజ్, మాధగాని యాదయ్య, పెద్దగోని నాగరాజు ,మామిడాల శ్రీను, పెద్దగోని గణేష్, పాలకూరి భాస్కర్ ,మాధగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి: మార్చి26:

చండూరు తహసిల్దార్ కార్యాలయం నందు బుదవారం మండల మరియు మున్సిపాలిటీకి చెందిన 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన తహసీల్దార్ దశరథ నాయక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, మార్కెట్ వైస్ ఛైర్మెన్ పోలు వెంకట్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి- సుజాత వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

**టీయుడబ్ల్యూజే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలి**



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి26:
జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టీ యు డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని రాజశ్రీ బ్యాంక్ ట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉంటుందన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. భారతదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం టియుడబ్ల్యూజే - ఐజేయు అన్నారు. సంఘం ఆవిర్భవించిందే జర్నలిస్టుల సంక్షేమం కోసం అని, నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మొనగాని సంఘముగా నేడు ఈ సంఘం ఉన్నదన్నారు. నేడు జర్నలిస్టులకు అందుతున్న అక్రిడేషన్, ఆరోగ్య భీమా, ఇండ్ల స్థలాలు మొదలైన సంక్షేమ ఫలాలు కేవలం టియుడబ్ల్యూజే - ఐజేయు పోరాటాల ఫలితమేనని ఆయన తెలిపారు. ఇంకా పూర్తిగా జర్నలిస్టులకు , వారి కుటుంబాలకు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ద్వారా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం .యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, వంశీ, ప్రభాకర్ వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వల్లభి గ్రామంలో "మా ఇంటి మణిదీపం" కార్యక్రమం





ముదిగొండ నీలగిరి వార్త మార్చి 26.
వల్లభి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "మా ఇంటి మణిదీపం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవిస్తూ స్వీట్ బాక్స్, ప్రశంసాపత్రం, శాలువా అందజేశారు. గ్రామానికి చెందిన కొత్తపల్లి మౌనిక %-% కృష్ణ దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగ సమతుల్యత, విద్య, ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, డాక్టర్ ధర్మేందర్, అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. శాంతి, సూపర్వైజర్ రాజకుమారి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ సెక్రటరీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని హర్షించి, జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. "మా ఇంటి మణిదీపం" గ్రామంలో విశేష స్పందన పొందింది.

## గోకినేపల్లిలో మజ్జిగ చలివేంద్రం - సామాజిక సేవకు ఉదాహరణ



ముదిగొండ నీలగిరి వార్త మార్చి 26.
ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తోటమల్ల గోవిందు జ్ఞాపకార్థంగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక ఎస్సై అనంతరాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై అనంతరాములు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ఇలాంటి చలివేంద్రాల ఏర్పాటు శుభపరిణామం అని పేర్కొన్నారు. సామాజిక సేవలో ముందుండే తోటమల్ల సుకుమార్ను అభినందించారు.తోటమల్ల సుకుమార్ మాట్లాడుతూ, గ్రామ రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు తాగునీటి కోసం ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటమల్ల రమేష్, ఎస్.కే. జిలానిమియా, ఎస్.కే. నాగుల్ మీరా, బీ. ఉపేందర్, ఏ. వెంకటేష్, బాబు సాహెబ్, తోటమల్ల గురుమూర్తి, ఆశ వర్కర్లు, గ్రామ కార్యదర్శి పావని, మచ్చ సత్యం, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
యువ నాయకురాలు, కొండా దంపతుల వారసురాలు కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క) జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో, పోచమ్మ మైదాన్ సెంటర్లో భారీ కేకులు కట్ చేసి మహాన్న దాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతుల రాజకీయ వారసురాలు సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పుతో పాటు పరకాల, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున భారీ కేక్ కటింగ్ లు మహాన్నదాన కార్యక్రమాలు కుట్టుమిషన్ల పంపిణీ, పేద రోగులకు ఆసుపత్రుల్లో పండ్లు, బ్రెడ్స్ పంపిణీ దేవాలయాల్లో పూజలు, చర్చిలలో మసీదులలో ప్రార్థనలు ఇంకా అనేక కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురిమిళ్ళ సంపత్, కాంగ్రెస్ నాయకులు కాసం పున్నం, రానా సింగ్, కత్తెరశాల వేణుగోపాల్, భాషపాక సదానందం, తోట వేణు, జారతి శ్రీనివాస్, నర్సింగరావు, వెంకట్, వడ్లకొండ ప్రవళిక, గూడ



శారద, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.కొండా సుస్మితా పటేల్ జన్మదినం సందర్భంగా పోచమ్మ మైదాన్ సెంటర్లో జరిగిన వేడుకల్లో కేక్ కటింగ్ అనంతరం కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, దాత పుల్లూరి మధు చేతుల మీదుగా 10 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, వసీమ్, తోట వేణుగోపాల్, చిట్టిమల్ల రమేష్, కె.వేణుగోపాల్, కొత్తపల్లి శ్రీనివాస్, మడిపెల్లి కృష్ణ, రాజేష్, సంపత్, కేడల పద్మ, సోమ లక్ష్మీ, బి.వసుంధర, ప్రవళిక, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న ఆదనవు కలెక్టర్, డిఆర్డిఓ



**రుణాల రికవరి లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం గ్రామీణ స్థాయి లో సేర్ఫ్ పట్టణ, స్థాయి లో మెప్మా కు దక్కిన అవార్డులు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
2023-24 ఆర్థిక సం.కి సంబంధించి స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించడం మరియు రికవరీ చేయించడంలో వరంగల్ జిల్లా గ్రామీణ స్థాయి లో సేర్ఫ్, పట్టణ స్థాయి లో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినందుకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మెప్మా విభాగం నుండి ఇన్చార్జి పిడి/ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి అవార్డులను స్వీకరించారు.అవార్డు రావడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి సిబ్బంది వారు చేసిన కృషికి తో పాటు మంత్రివర్యులు ఎమ్మెల్యేల కృషికి వారి ప్రోత్సాహానికి గాను నేడు ఉత్తమ పురస్కారం అవార్డు దక్కడం సంతోషంగా ఉందని ఇన్చార్జి పిడి/ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డిఓ కౌసల్యాదేవిలు హర్షం వ్యక్తం చేశారు.

## గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అడవి పర్యావరణ శాఖ మంత్రికొండా సురేఖ**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో గోవిందరాజు స్వామి (గోవిందాద్రి) దేవాలయంలో జరిగే తేదీ 06-04-2025 నుంచి 26-04-2025 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి తో కలిసి ఆవిష్కరించారు. మంత్రి ఏకైక పుత్రిక శ్రీమతి కొండా సుష్మిత పటేల్ జన్మదినం సందర్భంగా వేద ఆశీర్వచనం నిర్వర్తించడం జరిగినది.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయడానికి వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తనాజీ వాకుడే



తో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో సంప్రదింపులు జరిపి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రిగారు పేర్కొన్నారు. విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యమ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, పోలీస్ ఫికెటింగ్, ఏర్పాటు చేయిస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేస్తామని రథం కొరకు నేను గతంలో గది ఏర్పాటు చేశానని ఆ రథం మళ్లీ ఆ రూమ్ నుండి బయటకి తీసుకొచ్చి నగరవ్యాప్తంగా రథోత్సవం నిర్వహించాలని స్థానికంగా ఉన్న భక్తులు ముదిరాజ్ కులస్తులు స్వచ్ఛందంగా రథోత్సవంలో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా గోవిందరాజస్వామి దేవాలయాన్ని ఆర్థికంగా పరిపుష్టి కలిగిన ఆలయాలకు అడాప్ట్ చేసి ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న అర్చకులకు వేతనాలు వచ్చే విధంగా అదేవిధంగా ధూపదీప నైవేద్యాలు జరిగే విధంగా దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీధర్ తో మాట్లాడి నివేదిక కోరుతామని జిల్లా దేవాదాయ శాఖసహాయ కమిషనర్ రాముల సునీత తో మాట్లాడి సమగ్రమైన నివేదిక కోరుదామని మంత్రిగారు పేర్కొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబేట్ పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు.నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టి పి ఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పై వన్ టైం సెటిల్మెంట్ పొడిగింపు

దేవరకొండ నీలగిరి వార్త
2024 25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో వన్ టైం సెటిల్మెంట్ కు కింద ఆస్తి వన్ వడ్డీ బకాయిలో 90% రాయితీ ఉత్తర్వులు జారీ చేసిందని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ అన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునిసిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## డాక్టర్ చంద్రమౌళి భార్య కల్పన జ్ఞాపకార్థం" ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇందుపర్పాటు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:మార్చి 26



మునగాల: మండల కేంద్రం లోని స్థానిక (ఆర్.ఎం.పి) డాక్టర్ చంద్ర మౌళి, భార్య కల్పన జ్ఞాపకార్థం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, నలపాటి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ జాన్ మియా,లిఫ్ట్ శ్రీనివాసరెడ్డి ,రిటైర్డ్ టీచర్ ఖాజా మొయినిద్దీన్, ఎండి గౌస్ గారు, ఎస్.కె సైదా,జానీ, తదితరులుపాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం"పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
ఉమ్మడి ఖమ్మం జిల్లా - భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం" పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మట్ట రా గమాయి, కోరాం కనకయ్య , రాందాస్ నాయక్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి మరియు భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

## రేలకాయల పల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ



కారేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి సుమంత్
ఉపాధ్యాయులు మెరుగైన బోధన ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు ఈ మేరకు కారేపల్లి మండలం పరిధిలోని రేలా కాయలపల్లి ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో బుధవారం నాడు ఆమె అకస్మాత్తు తనిఖీలు చేశారు పాఠశాలలోని పరిసరాలు విద్యార్థుల వసతి సౌకర్యాలపై ఆరా తీశారు అనంతరం విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు రికార్డింగ్ తన కీలు చేశారు మెనూ ఆధారంగా మధ్యాహ్నం భోజనం అమలవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వీరేందర్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ టాక్స్ రూ. 2,71,700 చెల్లించిన కొల్లూరి యోగానంద్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పిలుపు మేరకు నగరంలోని 42వ డివిజన్ రంగశాయి పేటకు చెందిన కొల్లూరు యోగానంద్ బుధవారం రంగశాయిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల భవనం టాక్స్ రూ.2,47,500 లు, తన నివాస భవనం టాక్స్ రూ. 24,200 లు మొత్తం రూ. 2,71,700 లను డిప్యూటీ కమిషనర్ కే ప్రసన్న రాణి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ రాజేష్, శ్రీనివాస్, ఆర్ఐ లింగమూర్తి, వార్డ్ ఆఫీసర్ ఆరోగ్యం, సిబ్బంది తదితరులు ఉన్నారు.